ప్రజాజ్యోతి
మహబూబ్ నగర్
నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల్, నారాయణ్‌పేట్
బుధవారం / జూన్ / 18 / 2025 / పేజీలు : 3

# రైతుల ఖాతాలో రైతు భరోసా

**నాగర్ కర్నూల్ : జూన్ 17 (ప్రజా జ్యోతి )**



రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం సాగుకు సంబంధించి రైతు భరోసాను ప్రారంభించి,%శ్రీ%2 ఎకరాల వరకు రైతులఖాతాల్లో నగదు జమ చేసింది.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహబూనగర్ జిల్లాలో 1,38,6829 మంది రైతుల ఖాతాల్లోకి 75.60 కోట్లు,నారాయ ణ్ పేట్ జిల్లాలో 94, 489 మందికి 59.18 కోట్లు నాగర్ కర్నూల్ జిల్లా లో 1,63,796 మందికి 1,00,90 కోట్లు,వనపర్తి జిల్లా లో 1,08,214 మందికి రైతులకు 57.40 కోట్లు,గద్వాల జిల్లాలో 87,496 మందికి రూ.58.18 కోట్లు రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేసింది.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**•మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఫస్ట్ నైపుణ్య అభివృద్ధి కేంద్రం స్ఫూర్తిగా సెట్విన్ ద్వారా మహిళలకు శిక్షణా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళిక : మంత్రి వాకిటి శ్రీ హరి**



**మహబూబ్ నగర్ జూన్ 17 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహ బూబ్ నగర్ ఫస్ట్ నైపుణ్య అభివృద్ధి కేంద్రం, సెట్విన్ ద్వారా వివిధ స్వల్ప కాల కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ ల ప్రదాన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ ఫస్ట్ కార్యక్రమం కింద సెట్విన్ ద్వారా మహిళలకు స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి ఆలోచనతో స్వయం ఉపాధి శిక్షణా కార్య క్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. యువజన శాఖ పరిధిలో ఉన్న సెట్విన్ ద్వారా మహబూబ్ నగర్ లో మహిళలకు శిక్షణా కార్యక్రమాలను పైలెట్ గా తీసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. మహిళలు తలెత్తుకుని గౌం౯వంగా జీవించినప్పుడే ప్రజా ప్రతినిధులకు గౌరవం ఉంటుందని అన్నారు.స్త్రీ శక్తి తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.పాలమూరు మహిళలు రాష్ట్రం లో ఆదర్శంగా నిలిచేలా తన శాఖ ద్వారా బాధ్యత తీసుకుం టానని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పథకం మహిళల పేరునే అమలు చేస్తుందని ఆయన తెలిపారు.

నారాయణ పేట జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించే ముఖ్యమంత్రి పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి జిల్లాలో పెట్రోల్ బంక్ లు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు

మహిళలు ఎవరికీ తీసిపోర ని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి శిక్షణ నిస్తే కుటుంబం బాగు పడుతుందని అన్నారు. మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి తన నియోజక వర్గం లో పదవ తరగతి చదువుతున్న పిల్లలకు ప్రత్యేకంగా రూపొందించిన 3 డి యానిమేటెడ్ పుస్తకాలు పంపిణీ మార్గదర్శకంగా తీసుకుని మక్తల్ నియోజకవర్గంలో 3718 విద్యార్థులకు అంద చేసినట్లు తెలిపారు. 62 శాతం ఉన్న ఉత్తీర్ణత శాతం 100 శాతం పెరగడం గమనార్హం అన్నారు.మహబూబ్ నగర్ పట్టణం లో చేపట్టిన 3 డి యానిమేషన్ మెటీరియల్ వచ్చే సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టడానికి కృషి చేస్తామని సి.ఎం.తెలియ చేశారని అన్నారు. మక్తల్ నియోజకవర్గం అమర చింత లో 200 మంది

మిగతా 2లో..

# సదరం సరిఫికేట్ల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**•జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



**గద్వాల జూన్17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిలాల్లో సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టిన సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ,స్లాట్ బుకింగ్ విధానం, పెండింగ్ దరఖాస్తుల వివరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విభాగాల వారీగా చేపట్టిన పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది స్లాట్‌లు బుక్ చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఎంత మేరకు క్లియర్ చేస్తున్నారని అడిగే వివరాలు తెలుసుకున్నారు.మౌలిక వసతులు, మానవవనరుల అంశాలను వివరణాత్మకంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనే దృక్పథంతో సదరం స్లాట్‌ల సంఖ్యను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఆర్థోపెడిక్ విభాగం లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని అన్నారు. వివరాలను డిజిటల్‌గా నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే నెలలో మెగా క్యాంప్ నిర్వహించి పెండింగ్ దరకాస్తులను పూర్తిగా క్లియర్ చేయాలన్నారు. క్లియరెన్స్ ప్రక్రియలో సంబంధిత శాఖల మధ్య సమ న్వయం అవసరమని,ప్రణాళికాబద్ధంగా ముం దుకు సాగాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సి.టీ స్కాన్ సేవలు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ నర్సింగ రావు, సూ౯రిం టెండెంట్ డాక్టర్ ఇంది రా, ప్రిన్సి పాల్ నాగేశ్వర్,వైద్య సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం









**దేవరకద్ర జూన్ 17 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని బలుసుపల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి తల్లిదండ్రులు చిన్నపిల్లలను చదువు కోసం అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట చంద్రమౌళి కోరారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ పాఠశాల హెచ్ఎం విజయకుమార్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లక్ష్మి, అంజమ్మ, చిన్నపిల్లలు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపటితో మూగీయనున్న భూభారతి రెవెన్యూ సదస్సులు

**దేవరకద్ర జూన్ 17 ప్రజా జ్యోతి :** భూ సమస్యలు పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నూతనంగా భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఉప తాహసిల్దార్ దీపిక అన్నారు. బుధవారంతో ఈ రెవెన్యూ సదస్సులు ముగించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో మంగళవారం అధికారులు భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వ హించారు. రైతులు కూడా అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు.

## అలంపూర్ బాల బ్రమేశ్వరస్వామిని దర్శించుకున్న మల్లు నందిని

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) :** జూన్ 17: తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సి,యం,మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఐదవ శక్తి పీఠం అయినటువంటి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# టాస్క్ రీజియనల్ సెంటర్‌లో నైపుణ్య శిక్షణ కార్య క్రమం

**మహబూబ్ నగర్ జూన్ 17 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** యువతకు ఉద్యోగ లక్ష్య సాధనలో భాగంగా నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ సహకారంతో టాస్క్ రీజియనల్ సెంటర్ లో నైపుణ్య శిక్షణ కార్య క్రమం నిర్వహించనున్నట్లు టాస్క్ రీజియనల్ సెంటర్ స్టేట్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రోగ్రామింగ్ స్కిల్స్ , సి లాంగ్వేజ్ , జావా ఫండమెంటల్స్, హెచ్ టి ఎం ఎల్ అండ్ సీ ఎస్ ఎస్, పైథాన్ ప్రోగ్రామింగ్ , అరథమెటిక్ అండ్ రీజనింగ్ , ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగు అంశాలపైనా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇట్టి శిక్షణ తరగతులు డిప్లొమా, డిగ్రీ, పీజీ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు హాజరు అయ్యే విద్యార్థులు ౦91 9908092738 నెంబర్ ని సంప్రదించి లేదా పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలోగల టాస్క్ ఆఫీస్ లో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని టాస్క్ రీజినల్ సెంటర్స్ స్టేట్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు.

## డిసిసిబి కార్యనిర్వహణ అధికారి పురుషోత్తంకు శుభాకాంక్షలు తెలిపిన పాలకవర్గం



**దేవరకద్ర జూన్ 17 ప్రజా జ్యోతి :** మహబూబ్నగర్ జిల్లా నూతనంగా ఎన్నికైన డిసిసిబి ముఖ్య కార్యనిర్వహణ అధికారి పురుషోత్తముకు మంగళవారం పాలకవర్గ సభ్యులు మరియు సింగల్ విండో అధ్యక్షులు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాలకవర్గ సభ్యులకు అలాగే సింగల్ విండో అధ్యక్షులకు తాము అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.

## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం.

**- యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 17:**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్. యునాని హాస్పిటల్ లో
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల రెడ్డిపల్లి పాఠశాలలో యోగాను ప్రారంభించడం ప్రతిరోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. ప్రతిరోజు సూర్య నమస్కారాలు ఆసనాలు జ్ఞాపకశక్తి పెంచుకోవడానికి ప్రాణయామం యోగ ముద్ర.జ్ఞానముద్ర.ఆది ముద్ర సూర్య ముద్ర. ముద్ర ప్రాణయమాలు చేయడం ప్రతిరోజు ఉదయం యోగా చేస్తే ఆరోగ్యంగా మనసు ప్రశాంతంగా ఉంటుందని వారు అన్నారు.ఆయుర్వేదిక్ డాక్టర్ శిల్ప. గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగాను అలవాటు చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి .వర్షాకాలం ప్రారంభం కాబట్టి విద్యార్థులకు చేతులు ఎలా కడుక్కోవాలో అవగాహన కల్పించారు.విద్యార్థులకు నిత్యం యోగా చేస్తూ ఉంటే రాబోయే కాలంలో ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని వారు తెలిపారు.అంతర్జాతీయ యోగ డే ఈనెల 21 ఘనంగా నిర్వహించాలని ఆయుష్ శాఖ పేర్కొంది. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల టీచర్స్. విద్యార్థులు యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి. ఏఎన్ఎం నర్సులు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్ ఒక న్యాయ దేవాలయంగా మారాలి

**-ప్రజల భద్రత న్యాయబద్ధతే పోలీసుల ప్రధాన కర్తవ్యం**

**-ప్రజలతో, ఫిర్యాదుదారులతో మానవత్వంతో వ్యవహరిస్తూ ప్రతి ఫిర్యాదును సీరియస్ గా తీసుకోవాలి**

**-జడ్చర్ల పోలీస్ స్టేషన్ తనిఖీలో జిల్లా ఎస్పీ జానకి**



**జడ్చర్ల : జూన్ 17 (ప్రజా జ్యోతి)**
ప్రజల భద్రత మరియు న్యాయబద్ధతే పోలీసుల ప్రధాన కర్తవ్యమని. ప్రతి పోలీస్ స్టేషన్ ఒక న్యాయదేవాలయంగా ఉండాలని. బాధితులకు న్యాయం కలిగించే విధంగా ప్రతి ఫిర్యాదునూ పరిశీలించి, తక్షణ స్పందన ఇవ్వాలని. మహిళల రక్షణపై ప్రత్యేక దృష్టి పెడుతూ. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచే విధంగా ప్రతి పోలీస్ విధులు నిర్వర్తించాలని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి అన్నారు. మంగళవారం జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ జానకి ఆకస్మికంగా తనిఖీ చేశారు.
స్టేషన్‌లోని అన్ని ముఖ్య రికార్డులు, కేసుల నమోదులు, విచారణ పురోగతులు, సెక్యూరిటీ ఏర్పాట్లు తదితర అంశాలను నవంగ్రంగా పరిశీలించాక. క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసింగ్‌ను కొనసాగించాలని పట్టణ సీఐ కమలాకర్ కు సూచనలు ఇచ్చారు.
ప్రజలతో మనవియంగా వ్యవహరిస్తూ ప్రతి ఫిర్యాదును సీరియస్ గా తీసుకొని పెండింగ్ కేసులను త్వరతిగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశి ంచారు.జాతీయ రహదారి 44 పై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని.
నిత్యంసరియైన ట్రాఫిక్ కదలిక కొనసాగాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనిజాతీయ రహదారి పక్కన వాహనాలను పార్క్ చేయకుండా నిర్బంధ చర్యలు తీసుకోవాలి.హై స్పీడ్ వాహనాలపై పక్కాగా నిఘా ఉంచి, అవసరమైనచోట స్పీడ్ బ్రేకర్లు %ఁ% హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని.ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల్లో రెగ్యులర్ గా పెట్రోలింగ్ చేయాలని.
బ్రేక్‌డౌన్ వాహనాలు లేదా రోడ్డుపై నిలిచి పోయిన వాహనాలను వెంటనే తొలగించాలని, ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## ఐదు సంవత్సరాల పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలి

**- పరిశుభ్రమైన నీరు ఆహారం తీసుకోవాలి**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ**

**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) జూన్ 17:** ఐదు సంవత్సరాల పిల్లలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందించాలని పరిశుభ్రమైన నీరు ఆహారం తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ.అన్నారు. మంగళవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ సెంట్రల్ లో ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పిల్లలందరికీ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ను పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్. డాక్టర్ శ్యామ్ రెడ్డి. ఆర్ బి ఎస్ కే సిబ్బంది. సుభాష్ చంద్ర. ఎం సి హెచ్ సెంటర్ ఏఎన్ఎంలు. ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ వార్డు సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగారును వెంటనే ఆపాలి

**మహాధర్నకు బయలుదేరిన సిపిఐ నాయకులు**

**దేవరకద్ర జూన్ 17 ప్రజా జ్యోతి**
కేంద్ర ప్రభుత్వము వెంటనే ఆపరేషన్ కగారును వెంటనే ఆపాలని కోరుతూ మంగళవారము హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా కార్యక్రమానికి జిల్లా కేంద్రం నుంచి జిల్లా అధ్యక్షురాలు భార్గవి ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. కేంద్ర ప్రభుత్వము వెంటనే ఆపరేషన్ కగారు ఆపాలని అలాగే కాల్పుల విరమణ ను ప్రకటించి మావోయిస్టు పార్టీలతో వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని వారు కోరారు. ఈ ధర్నాకు వెళ్లిన వారిలో కార్యదర్శి పద్మావతి శీలత శ్రీవిద్య వనపర్తి జిల్లాకు చెందిన గీత కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.





## కరెంటు షాక్‌తో కాడేద్దు మృతి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 17 (ప్రజా జ్యోతి):** కరెంటు షాక్ తో కాడేద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం వద్వాట్ గ్రామంలో చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజక వర్గంలోని మాగనూర్ మండలం వద్వాట్ గ్రామంలో ఓ వ్యవసాయ పొలంలో మేతమేస్తుండగా ఎలాంటి భద్రత లేకుండా ఉన్నటువంటి ట్రాన్స్ ఫార్మర్ దగ్గర మేత మేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు వాకిటి మారెప్ప తెలిపారు. గత నెలలో వర్షాకాలం ప్రారంభం కాకముందు పొలం పనుల కోసం లక్ష రూపాయలు పెట్టి ఎద్దును తీసుకొచ్చానని అది ఇలా కరెంటు షాక్ తో చనిపోవడం రైతు కన్నీరు మున్నీరైయ్యాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందడం వల్ల నష్టపోయిన బాధిత రైతును రాష్ట్ర ప్రభుత్వం,సంబంధిత అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ జీ.రవీందర్ కోరారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన హనుమాన్ యోగ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు కోటకదిర వెంకటేష్



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 17:** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడల యువజన సర్వీస్ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి మొదటిసారి మహబూబ్ నగర్ జిల్లాకు రావడంతో హను మాన్ యోగ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు కోటక దిర వెంకటేష్ మంత్రిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.